# PRESS NOTE

IPL-2023 క్రికెట్ పోటీల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

ప్రేక్షకుల సహకారం కూడా ఎంతో అవసరం: కమీషనర్ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్

త్వరలో ప్రారంభం కానున్న 2023 - IPL క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఐపిఎస్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్ రైజర్స్ ప్రతినిధులు, HCA and BCCI representatives పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని సన్రైజర్స్ బృందానికి సూచించారు.

మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు minimum needs like drinking water, toilet facilities arrange చేయాలని సూచించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు.

ఈ సమావేశంలో రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్ అభిషేక్ మొహంతి ఐపీఎస్, డిసిపి మల్కాజ్ గిరి జానకి ఐపిఎస్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, ఓ ఎస్ డి మహేష్, ఏసిపి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు




HYDERABAD



